TIMES OF VARTHA (25-03-24)f_times of varha main (13-2).qxd 3/25/2024 7:10 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 25 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 260 | పేజీలు 06 | వెల : 6/-


# 12 నుంచి 15 సీట్లు గెలుస్తాం

**రాహుల్‌గాంధీ ఈ జన్మలో ప్రధాని కాడు**

**ఆరు గ్యారంటీల పేరుతో సీఎం రేవంత్ మోసం చేయాలని చూస్తున్నాడు**

**కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసినా, డబ్బు ఖర్చు పెట్టినా డబుల్ డిజిట్ సీట్లు బీజేపీకే..**

**రాష్ట్ర పదాధికారుల భేటీలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'తెలంగాణలో 17 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిచి రాహుల్‌గాంధీ ప్రధాని అయితేనే ఆరు గ్యారంటీలు అమలు అవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నాడు. కానీ ఈ జన్మలో రాహుల్‌గాంధీ ప్రధాని కాడు'..అని కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసినా, డబ్బులు ఖర్చు పెట్టినా, డబుల్ డిజిట్ సీట్లు బీజేపీకే వస్తాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా సీఎం అయ్యారని విమర్శించకుండా విడిచిపెట్టాల్సిన అవసరం పార్టీ, నేతలకు లేదని చెప్పారు. మహిళలు స్వచ్ఛందంగా బీజేపీ కార్యక్రమాలకు వస్తున్నారు..మోదీ ప్రధాని కావాలని అంటున్నారన్నారు. 'కేంద్ర పథకాలతో ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణలో బీజేపీ సానుకూల వాతావరణం ఉంది.అద్భుతమైన ఫలితాలు సాధిస్తాం. ఇంటింటికి వెళ్లి ఓటరును కలవాలి' అని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మన్మోహన్‌సింగ్ పదేళ్ల పాలనతో మోదీ పాలనను సరిపోల్చి కాంగ్రెస్ చరిత్రనే అవినీతి అని ప్రజలకు వివరించాలని సూచించారు.

**లోక్‌సభ అభ్యర్థులతో ముఖాముఖి**

లోక్‌సభ ఎంపీ అభ్యర్థులతో కిషన్‌రెడ్డి, ఇతర ముఖ్యనేతలు ముఖాముఖి మాట్లాడారు. సెగ్మెంట్ పరిధిలో పరిస్థితి ఎలా ఉంది. ప్రచార సరళి, ఓటర్ల మనోగతం, వివిధ పార్టీల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**12 నుంచి 15 సీట్లు గెలుస్తాం : డీకే.అరుణ**

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే.అరుణ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ 12 నుంచి 15 స్థానాలు గెలుస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 'ఎక్కడికెళ్లినా అందరి నోట ఒకటే మాట. మోదీకే మా ఓటు. గ్రామాల్లో ముసలివారు సైతం మోదీకే ఓటు అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు ఏ పార్టీకి ఓటు వేసుకున్నా ఈ ఎన్నికల్లో మోదీకే వేస్తామంటున్నారు.' అని ఆమె చెప్పారు.

**6న ప్రతి పోలింగ్ బూత్‌లో టిఫిన్ బైఠక్ : బీజేఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి**

వచ్చే నెల 6న ప్రతి పోలింగ్‌బూత్‌లో టిఫిన్ బైఠక్‌లు నిర్వహించనున్నట్టు బీజేఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళతాం. కార్నర్ మీటింగ్‌లకు ప్రాధాన్యం. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కార్యక్రమాలు చేపడతాం' అని ప్రకటించారు.

**బీజేపీలోకి చేరికలు...**

అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్ నుంచి బీజేపీ రెబెల్‌గా పోటీచేసిన విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయన అనుచరులు, కోదాడ నియోజకవర్గానికి చెందిన ఓయూ జేఏసీ నేత అంజియాదవ్, కార్యకర్తలు, మహబూబ్‌నగర్ లోక్‌సభ సెగ్మెంట్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. బీజేపీ కార్యాలయంలో జి.కిషన్‌రెడ్డి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీనేతలు డీకే.అరుణ, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అందరికీ హెూలీ శుభాకాంక్షలు



**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగ హెూలీని అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజా పాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్తవర్ణ రంగుల శోభను నింపుతాయని అభిప్రాయపడ్డారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటి చెప్పే ఈ పండుగ దేశమంతటా కొత్త మార్పుకు శ్రీకారం చుట్టబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకనుగుణంగా త్వరలోనే దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే కొత్త ప్రజాస్వామ్య వాతావరణం వెల్లివిరిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# పంటలెండుతున్నా పట్టింపేదీ?

**కాళేశ్వరంపై కుంగిన పిల్లర్ల పేరిట రాజకీయం**

**మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ధ్వజం**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో నెలకొన్న కరువుతో రైతులు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నా, లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నా అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకులు రుణం ఇవ్వకున్నా ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పు తెచ్చి మరీ సాగు చేసిన రైతులు నష్టపోతున్నా.. ప్రభుత్వానికి సోయి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఆదివారం పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశ్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పార్టీ నేత మల్లికార్జున్ రెడ్డితో కలిసి జగదీశ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వంద టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశమున్నా.. కుంగిన పిల్లర్ల పేరిట రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై వెంటనే సమీక్షించాలని, కర్నాటక నుంచి 10 టీఎంసీల నీరు తెచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గతంలోనూ కేఆర్ఎంబీ ఉన్నా రైతుల కోసం సాగు నీరు ఇచ్చామని జగదీశ్‌రెడ్డి గుర్తు చేశారు. వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుపైకి వెళ్లేందుకు లాగులు తడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు నీళ్ల మీద పరిజ్ఞానం లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు వసూళ్లు, ముడుపుల చెల్లింపులు మొదలు పెట్టారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒకరికొకరు బీ టీమ్‌లా పనిచేస్తున్నాయన్నారు. ఈడీ కేసుల పేరిట ఎన్నికల ముందు ప్రతిపక్షాల నోరు నొక్కడం బీజేపీ పనిగా పెట్టుకుందని.. కేజ్రీవాల్, కవిత అరెస్టులే నిదర్శనమని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.

# ట్యాపింగ్ కేసులో ముగ్గురికి రిమాండ్

**అదనపు ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులతో కలిపి ప్రణీత్‌ను కోర్టులో హాజరుపర్చిన సిట్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో శనివారం అరెస్టు చేసిన అదనపు ఎస్పీలు నాయిని భుజంగరావు, మేకల తిరుపతన్నలతోపాటు కస్టడీ ముగిసిన మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావులను సిట్ అధికారులు ఆదివారం నాంపల్లి క్రిమినల్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ప్రణీత్‌రావుకు బుధవారం వరకు, భుజంగరావు, తిరుపతన్నలకు ఏప్రిల్ 6 వరకు న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో.. వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. భుజంగరావు, తిరుపతన్నలను తమ కస్టడీకి ఇవ్వాల్సిందిగా కోరుతూ సిట్ అధికారులు కోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటివరకు తొమ్మిది మందికి సిట్ నోటీసులు జారీ చేసి, విచారణకు పిలిచింది. ఈ కేసులో ప్రధానాంశం ఫోన్ ట్యాపింగ్ కావడంతో 'టెలిగ్రాఫిక్ యాక్ట్'ను కూడా జోడించాలని అధికారులు నిర్ణయించారు.

**ముగ్గురి కోసం ఔట్‌లుక్ సర్క్యులర్**

పంజగుట్టలో నమోదైన ఈ ట్యాపింగ్ కేసులో శనివారం వరకు ప్రణీత్‌రావు మాత్రమే నిందితుడిగా ఉండేవారు. సిట్ దర్యాప్తు, ప్రణీత్‌రావు వెల్లడించిన అంశాల ఆధారంగా భుజంగరావు, తిరుపతన్నలను కూడా నిందితులుగా చేర్చినట్టు సిట్ కోర్టుకు తెలిపింది. వీరితోపాటు ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ ఓఎస్డీ పి.రాధాకిషన్‌రావు, ఓ మీడియా సంస్థ అధిపతిని కూడా నిందితులుగా చేర్చినా.. విదేశాల్లో తలదాచుకున్నారు. దీంతో ఆ ముగ్గురి కోసం అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవులకు అధికారులు లుక్‌ఔట్ సర్క్యులర్ (ఎల్ఓసీ) జారీ చేశారు.

**వ్యక్తిగత జీవితాలూ 'ట్యాప్'..**

విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఉపకరణాలు, సాఫ్ట్‌వేర్లతో ల్యాండ్‌లైన్లు, సెల్‌ఫోన్ కాల్స్‌తోపాటు సోషల్‌మీడియాను ట్యాప్ చేసిన 'ప్రభాకర్‌రావు టీమ్'.. బెదిరింపు వసూళ్లకు పాల్పడటంతోపాటు కొందరి వ్యక్తిగత జీవితాలపైనా నిఘా పెట్టినట్టు తెలిసింది. హైప్రొఫైల్ వ్యక్తుల అంతర్గత వ్యవహారాలను ట్యాపింగ్ ద్వారా తెలుసుకుని.. వారికి ఆ వాయిస్‌లు, సందేశాలు చూపి, భారీ డిమాండ్లు నెరవేర్చుకున్నట్టు సమాచారం. అప్పటి ప్రతిపక్షనేత రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబీకులతోపాటు కొందరు పోలీసు ఉన్నతాధికారులు, బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నేతలు, కీలక వ్యక్తులపైనా ట్యాపింగ్ నిఘా పెట్టినట్టు తెలిసింది.

**ప్రభాకర్‌రావుకు ఊహించిన షాక్..**

ప్రస్తుతం అమెరికాలో తలదాచుకున్న ప్రభాకర్‌రావు నుంచి ఇక్కడి ఓ పోలీసు ఉన్నతాధికారికి కాల్ వచ్చినట్టు తెలిసింది. ఇప్పటి ప్రభుత్వ ఆదేశాల

మిగతా 6లో..

## ఇన్చార్జి వీసీని కలిసిన ఎన్ఎస్యుఐ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ విశ్వవిద్యాలయానికి విచ్చేసిన యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ అండ్ హాయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ను యూనివర్సిటీ ఎంఎస్సీఐ ఆధ్వర్యంలో కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులు రాజేందర్, బానోత్ సాగర్ నాయక్ మాట్లాడుతూ యూనివర్సిటీలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా యూనివర్సిటీలో బాలికల వసతి గృహం మరొకటి ఏర్పాటు చేయాలని, ఆడిటోరియం, ఇంటిగ్రేటెడ్ ఐదు సంవత్సరాల కోర్సులకి ప్లేస్మెంట్స్ కల్పించాలని, లైబ్రరీలో కాంపిటీటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచాలి, గత 2 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ విడుదల చేయాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న భోధన, బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజేశన్ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ యాదగిరి, బాసర త్రిబుల్ ఐటీ యూనివర్సిటీ నాయకులు విజయ్, నిరంజన్, శ్రీకాంత్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పతంజలి యోగ ఆధ్వర్యంలో మట్టిస్నానం...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎండాకాలం సందర్భంగా చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయని అలాగే సోరియసిస్ వంటి దీర్ఘకాలిక, చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు మట్టి స్నానం ఆచరిస్తే చర్మంపై సూక్ష్మ రంధ్రాలు పరిశుభ్రమై చర్మ వ్యాధులు నయమవుతాయని యోగ గురువు ఎక్కొండ ప్రభాకర్ పేర్కొన్నారు. ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ బోటింగ్ పాయింట్ వద్ద పతంజలి యోగ గురువు ప్రభాకర్ ఆధ్వర్యంలో హెలీ సందర్భంగా ఆదివారం (మడ్ బాత్)మట్టి స్నానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో చర్మ సమస్యలు తలెత్తుతాయని అలాగే దీర్ఘకాలిక చర్మ సంబంధించిన వ్యాధులు బాధపెడుతున్నా మట్టిస్నానం ద్వారా చర్మ రోగాలు నివారించుకోవచ్చని ఆయన తెలిపారు. మట్టిస్నానంలో ఉపయోగించే పుట్టమట్టిలో వివిధ రకాల వనమూలికలను, గోమూత్రాన్ని కలిపి మృతిక స్నానాకి ఉపయోగిస్తారన్నారు. దీనిద్వారా చర్మ సౌందర్యం పెరిగి కాంతివంతంగా తయారౌతుందన్నారు. చర్మ వ్యాధుల నుండి కాపాడుకోవాలనుకొనే వారు వనమూలికలతో కూడిన మట్టిని శరీరానికి అంతటా రాసుకొని రెండు గంటల పాటు ఎండలో నిలబడి ఈ మట్టిస్నానం ఆచరించాలని ఆయన పేర్కొన్నారు. దీంతో శరీరం మంచి కాంతివంతంగా తయారవడమే కాకుండా చర్మ వ్యాధులు దూరమౌతాయన్నారు. ఈకార్యక్రమం గత20 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో సుమారు 300మంది యోగ సాధకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు జిలకర కిషన్, యోగ శిక్షకులు ఆంజనేయులు, బాలకిషన్, సూరకిరణ్, బుమగౌడ్, బాలకిషన్, కృష్ణారావు, భాస్కర్ రెడ్డి, లింగం, రాజిరెడ్డి, సురేష్ సుభాష్ గౌడ్, ఎలక్ట్రిసిటీ ఏఇ, డిఈలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఘనంగా హెలీ పండగ...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, జైతపూర్, జమ్లుం, పోచారం, గ్రామాల్లో ఆదివారం హెలీ పండగను ఘనంగా నిర్వహించుకొన్నారు. ఈమేరకు గ్రామాల్లోని పెద్దలు మహిళలు, యువకులు, పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పలు గ్రామాల్లోని యువకులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున ప్రోగై ఒకరి పై మరొకరు రంగులు చల్లుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. సార్గమ్మ దేవత మూర్తులు లేని గ్రామల్లో ఆదివారం కామదహణం నిర్వహించగా నేడు హెలీ పండగను నిర్వహించనున్నారు.

## హజ్, మక్కా యాత్రికులకు ప్రత్యేక సదుపాయాలు

### హజ్ శిక్షణ శిబిరంలో మహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో హజ్ మక్కా యాత్రికులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తుందని ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ డిస్ట్రిక్ట్ హజ్ సొసైటీ మౌలానా సయ్యద్ అబిద్ ఖాస్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండవ హాజ్ ట్రైనింగ్ క్యాంప్ లో ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కుస్రో పాషా, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ సైతం హాజరయ్యారు.హఈ ఏడాది హజ్కు ఉద్దేశించిన హజ్ యాత్రికుల మొదటి హజ్ శిక్షణ శిబిరం బోధన్ రోడ్ లోని ఎన్ ఎన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ శిక్షణా శిబిరం జరిగింది. హజ్ యాత్రికులందరూ ఈ శిక్షణా శిబిరానికి హాజరు అయ్యారు. ఈ శిక్షణా శిబిరాన్ని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమం సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రారంభించారు. వీరితోపాటు హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ ఉన్నారు. మత పండితులు ముఖ్యమైన లాజిస్టిక్ ఏర్పాట్లు, హజ్ యాత్ర సన్నాహాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హజ్ యాత్రికులు హజ్ శిక్షణా శిబిరాల్లో పాల్గొని వారి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. హజ్ యాత్రికులు హజ్ శిక్షణా శిబిరంలో పాల్గొన్న వారికి షబ్బీర్ అలీ హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, మక్కాలో కూడా ఇక్కడి నుంచి వెళ్ళిన వారికి ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

# బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బాజిరెడ్డిని ప్రకటించిన కేసీఆర్ కు కృతజ్ఞతలు

### బాజిరెడ్డి జోలికి వస్తె సహించేది లేదు

### అరవింద్ అంటే అహంకారం, గోవన్న అంటే ఆప్యాయత

### ఇందల్ వాయి ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్, రూరల్ జడ్పిటిసి సుమలత

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేరును ప్రకటించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బాజిరెడ్డి జోలికి వస్తె సహించేది లేదని ముక్తకంఠంలో నిన్నదించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీ అర్ ఎస్ నిజామాబాద్ పట్టణ అధ్యక్షుడు శిర్ప రాజు అధ్యక్షతన జెడ్పిటిసి, ఎంపీపీలు, నాయకుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందల్ వాయి ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ.. నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ ను ప్రకటించిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినాయకుడు కేసీఆర్ కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. దమ్మున్న నాయకున్ని ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజల మనిషని, నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా ప్రజా క్షేత్రంలో తిరిగే అలుపెరుగని గొప్ప నాయకుడని అన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ అయితేనే కాంగ్రెస్ బిజెపి పార్టీలకు దీటైన నాయకులు అని నమ్మి నిర్ణయం తీసుకొని టికెట్ కేటాయించడంతో బీ అర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు బాజిరెడ్డి గోవర్ధన్ అభిమానుల్లో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన బాజిరెడ్డి గోవర్ధన్ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ అది సామాజిక వర్గానికి చెందిన సాంబారి మోహన్ కు ఉమ్మడి నిజామాబాద్ ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ మోహన్ అవకాశం కల్పించారన్నారు. ఏ ఎం సి చైర్మన్ గా దినేష్ కు అవకాశం ఇవ్వక పోతే ఎవరికి తెలియక పోయే వాడివని అన్నారు. ప్రస్తుతం రాజకీయంగా ఎదుగుతున్నావంటే అది గోవన్న బిక్ష అన్నారు. బిసీ సామాజిక వర్గాలకు పదవులు కట్ట బెట్టిన ఘనత బాజిరెడ్డి గోవర్ధన్ దే అన్నారు. ఎందరినో ఆయన సర్పంచులు, ఎంపీపీలు జడ్పిటిసిలు, నాయకులుగా తీర్చిదిద్దారన్నారు. కానీ అబద్దాల హామీలు ఇచ్చి గెలిచిన అరవింద్ ఈసారి గెలవడం కాదు కదా డిపాజిట్ కూడా రాదని అన్నారు. ఎంపీగా గెలిచిన అరవింద్ ఓట్లు వేసిన ప్రజలకు ఏం చేశావని నిలదీశారు. గల్ఫ్ బాధితుల కోసం ఏం చేశావని, రైతులకు, కుల సంఘాలకు, జిల్లాలో ఉన్న గ్రామాలకు గ్రామ అభివృద్ధికి నీ నుంచి ఏ నిధులు ఇచ్చావు అని అడిగారు. అయోధ్య అక్షంతలు అంటూ బండి సంజయ్, అరవింద్, రఘునందన్ యువతను ఇంటింటికి తిప్పుతూ, యువతను తప్పుదోవ పట్టిస్తు సమయాన్ని వృధా చేస్తున్నారన్నారు. అలాంటి పెద్దలు వాళ్ళ పిల్లలను అక్షంతలు పంపిణీ చేయడానికి ఎందుకు పంపలేదని అడుగుతున్నమన్నారు. మీ పిల్లలను బడికి పంపి మా పిల్లలను గుడికి అంటూ తిప్పుతున్నారన్నారు. మేము హిందువులమేనని, ఎప్పుడు కూడా కులాలను మతాన్ని అడ్డుపెట్టుకొని మా నాయకులు కోట్లు అడగలేదన్నారు. గెలిస్తే రైతు బంధు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన రైతుబంధును కూడా ఇప్పటివరకు పూర్తిగా ఇవ్వలేకపోయారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేసిన శంకుస్థాపనలను, మళ్లీ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారన్నారు. ఆనాటి నిధుల తోటే ఈనాడు పనులు చేస్తున్నారని, బాజిరెడ్డి మంజూరు చేయించిన బ్రిడ్జి లకు మాత్రమే మళ్ళీ శంకు స్థాపన చేస్తూన్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ప్రజల తరుపున పోరాడే పార్టీ బీ అర్ ఎస్ పార్టీ అని, బాజిరెడ్డికి నిజామాబాద్ నియోజక వర్గంలో పూర్తి పట్టు ఉన్నదని అన్నారు. అరవింద్ అంటే అహంకారం, ఆప్యాయతతో మాట్లాడే వ్యక్తి అని, పనులు చేసే గొప్ప శక్తి బాజిరెడ్డి గోవర్ధన్, పనికి మాలిన మాటలు మాట్లాడేది అరవింద్ అని అన్నారు. ప్రజలు పనిచేసే నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అన్ని నియోజకవర్గాలలో గోవన్న అభిమానులు ఉన్నారని, ఇంటికో అభిమాని ఉన్నారని గుర్తు చేశారు. రూరల్ మండలం జడ్పీటిసీ సుమలత మాట్లాడుతూ.. దమ్మున్న లీడర్ కు టికెట్ ఇవ్వడంతో అన్ని పార్టీ లకు వణుకు పుట్టుకుందని అన్నారు. బారీ మెజార్టీతో గెలిపించికుంటామని అన్నారు. ఐడిసిఎంఎస్ చైర్మన్ గా, ఏఎంసి చైర్మన్ గా దినేష్ కుటుంబానికి చైర్మన్ పదవులు ఇప్పించిన ఘనత గోవన బాజిరెడ్డి గోవర్ధన్ దే అన్నారు. అటు పార్టీ పరంగా, ఇటు సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ ఇవ్వడం ఎంపీపీ, జడ్పిటిసిలుగా గెలిపించుకొని బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అప్పగించిన గొప్ప ఎమ్మెల్యే బాజిరెడ్డి అన్నారు. ఎవరు ఏ పని మీద వెళ్ళిన ఆ పని చేసే వ్యక్తి బాజిరెడ్డి అని, ఎంపి గా గెలిచి ఏ ఒక్క పని చేయని వ్యక్తి అరవింద్ అని, పసుపు రైతులకు బాండ్ రాసి ఇచ్చి ఆ పని పూర్తి చేయకుండ మళ్లీ ఎంపీగా పోటీ చేయడం ఎంతవరకు సమంజసంమన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలో ఏ అభివృద్ధి చేశావని అడుగుతున్న అని, మహిళ లకు ఎంత వరకు ప్రోత్సాహం ఇచ్చారని, ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని, జడ్పీటిసి లకు ఒక రూపాయి పండు ఇవ్వలేదని అన్నారు. ఏ ఒక్క మీటింగ్ లకు రాని ఎంపీ కి మరొక్క సారి ఎన్నికల్లో నిలబడే అర్హత లేదని అన్నారు. ఒక్కసారి ఓడి పోతే పోయేది ఏమి లేదని ఎప్పటికైనా పులి పులే అన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ నిజాంబాద్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేగా గెలిచి కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశారన్నారు. ఎక్కడికెళ్ళిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఎమ్మెల్యేగా గెలిస్తే ఒక్క నియోజకవర్గానికి అభివృద్ధి జరుగుతుందని, అదే ఎంపీగా గెలిస్తే జిల్లా మొత్తం అభివృద్ధి జరుగుతుందని ఊహించి మా అధినేత కేసిఆర్ ఎంపీ టికెట్ ఇవ్వడం ఎంతో ముందుచూపుతో ఆలోచించడం వల్లే ఈ రోజు ఎంపీ బరిలో నిలవడానికి కారణమన్నారు. బాజిరెడ్డి అంటేనే నమ్మకం, బాజిరెడ్డి అంటేనే అభివృద్ధికి నిదర్శనమని, బాజిరెడ్డి తోనే నిజాంబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని అన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు శిర్ప రాజు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలోనే బాజిరెడ్డి గోవర్ధన్ అంటే బ్రాండ్ అంబాసిడర్ అని, అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన నాయకులకు, ప్రజలకు ఏలాంటి సమస్య వచ్చిన అందరూ ఆయన ఇంటి తలుపు తడతారని, ఏక్కడి నుంచి వచ్చిన సమస్యను విన్ని వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేసే గొప్ప వ్యక్తి గోవన్న అన్నారు. గోవన్న ప్రజల నుంచి వచ్చిన వ్యక్తి అని, సర్పంచ్ గా రాజకీయల్లోకి వచ్చి జిల్లా టైగర్ గా పేరుగాంచారన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ ను ఎదుర్కొనే శక్తి ఆనాడు ధర్మపురి శ్రీనివాస్ కు సాధ్యం కాలేదని, నేడు అహంకారి అరవింద్ కు సాధ్యమా అని సవాల్ చేశారు. నిత్యం అందుబాటులో ఉండే బాజిరెడ్డి గోవర్ధన్ కు, ఎప్పుడు అందుబాటులో ఉంటాడో తెలియని ధర్మపురి అరవింద్ కు ఎంతో వ్యత్యాసం ఉందని, మోడీ ముఖం చూసి ఓటు వేయాలని అడుగుతున్న బిజెపికి ఒకటే సమాధానం చెబుతున్నామని, నిజాంబాద్ లో మోడీ మంత్రం పనిచేయదని అన్నారు. ఈ మీడియా సమావేశంలో టిఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ అధ్యక్షుడు మధుకర్ రావు, బీఆర్ఎస్ నాయకులు నరేష్ నాయక్, హనుమంత్ రెడ్డి, ప్రేమ్ దాస్ నాయక్, కుంచాల రాజు, నిజాంబాద్ రూరల్ వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, టిఆర్ఎస్ నాయకులు చింత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలో కాగడాల ప్రదర్శన




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా నిజామబాద్ నగరంలో ద్వారక నగర్ పార్టీ కార్యాలయం నుంచి సాయి రెడ్డి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహం వరకు పిడిఎస్యూ, పివైఎల్, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎం – ఎల్ న్యూడెమోక్రసీ నగర సీనియర్ నాయకులు పరుచూరి శ్రీధర్ మాట్లాడుతూ.. ఈ దేశ వనరులు ఈ దేశానికే ఉండాలని దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని యువకులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుక్దేవ్ లు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, కానీ నేడు పాలకవర్గాలు విదేశీ జపం చేస్తూ సామ్రాజ్యవాద తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, ఈ దేశ వనరులను సామ్రాజ్యవాద దేశాలకి అప్పనంగా దోచిపెడుతున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా అమరవీరులు ఏదైతే చేశారో వారు ఏదైతే కోరుకున్నారో ఇంకా వారి కోరికలు పూర్తి కాలేదని వారి ఆశయాలను ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఉందని, నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ సామ్రాజ్యవాద దేశాలకు తొత్తులుగా మారి ఈ దేశ వనరులను అప్పగిస్తున్నారని వారికి వ్యతిరేకంగా నిజమైన దేశభక్తిని ప్రదర్శించి వచ్చే ఎన్నికల్లో సామ్రాజ్య దేశాలకు అనుకూలంగా ఉన్నవారికి తగిన బుద్ధి చెప్పాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నరపు రాజేశ్వర్, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు గొంట్యాల రమేష్, భాస్కర్, దేవిక, వంశీ, మురళి, రాజు, శంకర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి సీతక్క, మహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్మపురి కాలనీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో నిజామాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ప్రభుత్వం మైనారి టీల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..ముస్లింల రిజర్వేషన్స్ తొలగించడం మోదీ తరం కాద న్నారు. తమ ప్రభుత్వం ముస్లింలకు అమలు చేస్తోన్న నాలుగు శాతం రిజర్వేషన్ను తొలగిస్తానంటూ హైదరాబాద్ పర్యటన సందర్భంగా అమిత్ షా చెప్పారని, అది ఆయన వల్ల కాదని అన్నారు. ముస్లింల రిజర్వేషన్ను తొలగించడం ప్రధాని మోదీ వల్ల గానీ, అమిత్ షా వల్ల గానీ కాదని స్పష్టం చేశారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం దేశ అత్యున్నత న్యాయస్థానంలో పోరాడామని, దాన్ని కాపాడే బాధ్యత కూడా తమదేనని అన్నారు. తమది సెక్యులర్ ప్రభుత్వమని, అందరినీ కలుపుకొని వెళ్తుందని వ్యాఖ్యానించారు. మతం పేరుతో విడగొట్టబోమని చెప్పారు. హిందువులు, ముస్లింలు తనకు రెండు కళ్లలాంటి వారని అన్నారు. రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్బిన్ హాందాన్, కేశ వేణు, నరాల రత్నాకర్, హారున్, ఖుద్దుస్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
25-03-2024



# నిజామాబాద్ జిల్లా బాలుర జట్టుకు స్టేట్ లెవెల్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని నిజామాబాద్ జిల్లా బాలుర జట్టు కైవసం చేసుకుంది. ఈనెల 23 నుండి 24 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో జరుగిన 8వ రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాలుర పోటీలలో జిల్లా జట్టు ఫైనల్ లో మెదక్ జట్టుపై 4-0 పరుగుల తేడాతో గెలుపొంది టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమం ముఖ్యఅతిథి సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కే. శోభన్ బాబు, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ తోపాటు ట్రోఫీని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ వర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ టోర్నమెంట్లో బెస్ట్ పిచ్చర్ గా బానోత్ చందు (సాంఘిక సంక్షేమ పాఠశాల బోధన్) ప్రత్యేక బహుమతిని అందుకున్నాడు. జిల్లా జట్టు కోచ్ మేనేజర్లుగా మర్కంటి గంగా మోహన్, ఇట్యాల నరేష్, తేజావత్ గంగాధర్ వ్యవహరించారు. జిల్లా జట్టు రాష్ట్ర ఛాంపియన్ గా నిలిచిన సందర్భంగా జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కొప్పూరి సంగీత రావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, సాంఘిక విద్యాసంస్థల జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి. నీరజ రెడ్డి, జిల్లా సాఫ్ట్బాల్ సంఘం ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిలు మర్కంటి సుజాత, చిప్ప నవీన్, జిల్లా బేస్ బాల్ సంఘం అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు జైడి రాజ్ కుమార్, అనిల్, బక్కురి పవన్, సురేష్, భూపతి, నల్లూరి లత, స్వప్న, జోష్ణ, మానస తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# శాసన సభపతిను కలిసిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్గా నియామకమైన కాసుల బాలరాజ్ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్గా నియమితులైన సంద ర్భంగా గడ్డం ప్రసాద్కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్, కాంగ్రెస్ నాయకులు ,తదితరులు, పాల్గొన్నారు.

# టెట్ రుసుములు భారీగా పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు యాదవ్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రుసుములు భారీగా పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు మాట్లాడుతూ పరీక్ష(టెట్) దరఖాస్తుకు విద్యాశాఖ రుసుములు భారీగా పెంచింది. గతంలో ఒక పేపర్ రాస్తే రూ.200 రుసుము ఉండగా... దాన్ని రూ.వెయ్యికి పెంచింది. రెండు పేపర్లు రాస్తే గతంలో రూ.300 రుసుము ఉండగా.. దాన్ని రూ.2,000కు పెంపుదల చేసింది. ఈ మేరకు టెట్కు సంబంధించిన సమాచార పత్రాన్ని శుక్రవారం విడుదల చేసింది. ఇందులో రుసుముల వివరాలు, ఇతర అంశాలను వెల్లడించింది. టెట్-2024 కోసం ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. ఈ నెల 27 నుంచి వచ్చే నెల పదో తేదీ వరకు అవకాశం వుంది ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో తమ మేనిఫెస్టోలో పరీక్ష ఫీజు పెంచమని చేపి ఇప్పుడు ఫీజులను పెంచి నిరుద్యోగులను మోసం చేస్తుంది ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయాని విరమించుకొని గతంలో ఏ విధంగా ఫీజు ఉండేదో అదేవిధంగా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేని యెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు

# అవును మేము క్షయను అంతం చేయగలం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



ప్రపంచ క్షయ దినోత్సవం 2024 సందర్భంగా సదాశివనగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ ఫైర్ సొసైటి ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం "అవును మేము క్షయను అంతం చేయగలము" అనే నినాదంతో క్షయ రహిత భారతదేశంగా తయారు చేద్దాం, రాజకీయ నాయకులు, పౌర సమాజం, దాతలు, పరిశోధకులు, టి బి సంఘాలు, ప్రైవేట్ రంగాలు, సామజిక రంగాలు, ముఖ్యంగా మనలో ప్రతీ ఒక్కరు ఒక అడుగు ముందుకు వేయాలి క్షయను అంతం చేయడంలో క్షయ వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తిస్తే వ్యాధిని అదుపులో పెట్టవచ్చు క్రమం తప్పకుండా వైద్యుల పర్యవేక్షణలో టి బి మందులు వాడితే క్షయను పూర్తిగా నయం చేయవచ్చు. మానవునిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువ అయినప్పుడు టిబి రావడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. హెచ్ ఐ వి వ్యాధి ఉన్న వారికి తొందరగా టిబి వస్తుందని క్షయ రోగుల పట్ల వివక్షత చూపకుండా వారిని సమాజంలో అందరితో సమానంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ యస్ ఆర్ డి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రవళి, సంయుక్త కార్యదర్శి రఘునాథ్ బాయి, కోశాధికారి శివాజీ రావు, విఠల్ రావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే క్యాంపు వద్ద హెూలీ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఏనుగు రవీందర్ రెడ్డి కి రంగులు పూసి హెూలీ సంబరాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ సింగ్ రాథోడ్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్ రెడ్డి ,మాసాని శేఖర్ రెడ్డి ,కొత్తకొండ భాస్కర్, కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

# యువకుడి ప్రాణాలను కాపాడిన బాన్సువాడ పోలీసులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని బీసీ హాస్టల్ రోడ్డులో గల సాయి తేజ తల్లిదండ్రులు హెూలీ ఆడొద్దని చెప్పినందుకు సాయి తేజ మనస్థాపం చెంది గదిలోకి వెళ్లి ఆత్మహత్యా యత్నం చేస్తుండడంతో ఆదివారం స్థానికులు 100 నెంబర్ కు డయల్ చేయడంతో స్పందించిన పోలీసులు యువకుడి ప్రాణాలు కాపాడారు. సకాలంలో వచ్చి ప్రాణాలు కాపాడిన పోలీసులను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రయ్య, కానిస్టేబుల్ ఇద్రిష్, శ్రీకాంత్, తదితరులు, పాల్గొన్నారు

# హెూలీ సంబరాలలో ఉట్టిగొట్టిన విజేతకు బహుమతి అందజేత..



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని బరంగ్ ఏడి గీ గ్రామంలో బిజెపి గ్రామ శాఖ వారి ఆధ్వర్యంలో ఆదివారం హెూలీ సంబరాలు, ఉట్టిగొట్టే మహెూత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టడంలో గెలిచిన విజేత జట్టుకి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బీర్కూరు మండల అధ్యక్షుడు నాగేల్ల సాయి కిరణ్, జిల్లా నాయకులు లక్క పల్లి రాజు, సాయిరాం, నవీన్, లక్ష్మీనారాయణ, సాయికిరణ్, శ్రీకాంత్, గంగా ప్రసాద్, తదితరులు, పాల్గొన్నారు.

# ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

టైమ్స్ ఆఫ్ వార్త మోతె



కోదాడ మోతె ఆదివారం ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని కోదాడ మాజి ఎమ్మెల్యే బోల్లం మల్లయ్య యాదవ్ అన్నారు మండల పరిధిలోని రాఘవ పురం ఎక్స్ రోడ్డు గల రైతు పొలం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి రైతులను మోసగించడం సరైన పద్దతి కాదని అన్నారు కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రావడానికి అనేక మోసపూరిత హామీలు గుప్పించి గెలిసి గద్దెనెక్కిన తరువాత హామీలు మరిచి రైతులకు సాగుకు సరిపడా నీళ్ళు ఇవ్వడం లేదని మండి పడ్డారు. నీరు లేక వందల ఎకరాల్లో పంట ఎండి రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పంట నష్టంపై మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం చరిత్రలో ఎన్నడూ బాగుపడలేదు అని అన్నారు.ప్రభుత్వమే మాట ఇచ్చి ప్రజలను రైతులను మోసం చేసిన ఘటన చరిత్రలో ఏనాడు లేదని, మాట ఇచ్చి రైతన్నల నడ్డి విరిచిన అపకీర్తి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని మండిపడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ అవగాహన లోపంతో ఎండిపోయాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు సతీష్ బాబు, ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ కోటేష్ జా పాషా గాంధీ పార్టీ జిల్లా నాయకులు జిల్లా పల్లి ముత్తయ్య ఇండ్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా లక్కపల్లి శ్రీనివాస్ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి సమక్షంలో బీర్కూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా లక్కపల్లి శ్రీనివాసు ను నియమించి ,నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా బీర్కూరు మండలం బరంగ్ ఏడి గీ గ్రామ అధ్యక్షుడిగా గం గొండ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు కమలాకర్ రెడ్డి ,బరంగ్ ఏడి గీ జంగం అశోక్, బీరుగొండ, సాయిలు, అనిల్, హనుమాన్లు, రవి, సాలే అనిల్ ,అమృత్, లాలయ్య ,తదితరులు,రీ పాల్గొన్నారు.

# సర్కారు కొలువులను సాధించిన నల్లబెల్లి విద్యార్థులు



**నిరుపేద యువతికి దక్కిన ఆర్టీసీ ఉద్యోగం**

**గ్రూప్ ఫోర్త్ లో సౌజన్యకు దక్కిన క్లారికల్ పోస్ట్**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం వివిధ శాఖల్లో చేపట్టిన ఉద్యోగ నియామకాల్లో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న యువతీ యువకులు వరుసగా ఉద్యోగాలు సాధించి, మట్టిలో మాణిక్యాలుగా ప్రతిభను చాటుకుంటున్నారని డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు. ఆదివారం నల్లబెల్లిలో ఎక్లేసియా ప్రార్థన మందిరంలో కొండేటి సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల వెలువడిన గ్రూపు ఫోర్త్ ఫలితాల్లో గ్రామానికి చెందిన బిర్రు సౌజన్య ఆర్టీసీలో క్లారికల్ పోస్టులో అకౌంటెంట్ గా ఉద్యోగం రావడం అభినందనీయమన్నారు. ముందుగా సౌజన్యను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కొమురయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అతికొద్ది కాలంలోనే నల్లబెల్లి ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో విద్యానభ్యసించిన నిరుపేద విద్యార్థులు తాటికాయల రంజిత్ కానిస్టేబుల్ గా, తాటికాయల మౌనిక గురుకుల పాఠశాలల పిటీగా, బిర్రు సౌజన్య ఆర్టీసీలో అకౌంటెంట్గా వరుసగా ఉద్యోగాలు సాధించి నల్లబెల్లి విద్యానగర్ కు పూర్వవైభవాన్ని తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ పెద్దలు గ్రామస్తులు బిర్రు ఏలియా, గోలి పుల్లయ్య, క్రిస్టఫర్ బిర్రు కరుణాకర్, కుమారస్వామి, జక్కి గోపాల్, పిడి మానస, పూలమ్మ, సారమ్మ, గోలి రజిత, స్వరూప, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
25-03-2024


# అక్రమ రవాణా చేస్తున్న 6,925 కేజీల పేలుడు పదార్థాల పట్టివేత

**నలుగురు అరెస్ట్, వాహనం సీజ్**

**రాజేష్ చంద్ర రాచకొండ భువనగిరి డిసిపి వెల్లడి**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తప్పుడు ధృవపత్రాలతో అక్రమంగా రవాణా జరుగుతున్న 6,925 కేజీల పేలుడు పదార్థాలను రవాణా చేస్తున్న వాహనాన్ని నాటకీయ ఫక్కీలో బీబీనగర్ పోలీసులు గూడూరు టోల్ గేట్ వద్ద పట్టుకున్నట్లు రాచకొండ భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఘట్కేసర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బి హనుమాన్ ఎంటర్ ప్రైజెస్ లో డ్రైవర్ గా లింగాల పరశు రాములు పనిచేస్తుంటాడు. సంస్థ యజమాని బయ్యపు హనుమంత రెడ్డి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం కంపెనీ వాహనమైన అశోక్ లిలాండ్ టిఎస్ 07 యుజి 9506 కొండాపూర్ గ్రామం నుండి బయలుదేరాడు. ఘట్కేసర్ నుండి నల్గొండ వైపు వెళ్తున్న వాహనం బీబీనగర్ మండలం గూడూరు టోల్ గేట్ వద్ద పోలీసులను చూసి అనుమానాస్పద ంగా వాహనం నడుపుతుండగా అనుమానం వచ్చి అట్టి వాహనాన్ని ఆపి పరిశీలించగా, అందులో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న 6,925 కిలోల పేలుడు పదార్థాలు కలిగినట్లు గుర్తించారు. వాహనం డ్రైవర్‌ను ప్రశ్నించగా. వాహనంలో తీసుకొస్తున్న పేలుడు పదార్థాలవే బిల్లుల పత్రాల ను ఎవరికి చూపించకూడదని తన యజమాని హెచ్చరించి నట్లు డ్రైవర్ తెలిపినట్టు డిసిపి వివరించారు. సదరు పేలుడు పదార్థాలు చేరిన అనంతరం ఆ కంపెనీ వద్ద వేరే వ్యక్తి కొన్ని పత్రాలు అందజేస్తాడని డ్రైవర్ తెలిపినట్టు డీసిపి తెలిపారు. పేలుడు పదార్థాలతో ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎవరైనా ఆపి వీబిల్లులు అడిగితే సదరు వేబిల్లులపై ఉన్న చిరునామాకు పేలుడు పదార్థాలు చేరవేస్తున్నానని కచ్చితంగా చెప్పాలని, ఏమాత్రం భయపడకూండా జవాబు చెప్పాలని కంపెనీ యజమాని హితబోధ చేసినట్లు నిందితుడు డ్రైవర్ తెలిపినట్లు ఆయన తెలిపారు. ఏం మాత్రం భయపడి అంతన పొంతనలేని సమాధానం చెప్పినట్లయితే మనమంతా కటకటాల పాలయ్యే అవకాశం ఉందని హెచ్చరించినట్లు అక్రమ పేలుడు పదార్థా లు కలిగి ఉన్న వాహనం డ్రైవర్ వివరించినట్లు డిసిపి తెలిపారు. ఈ పేలుడు పదార్థాలు నాగర్ కర్నూల్ లోని శ్రీ సాయి హనుమాన్ ఎంటర్ప్రైజెస్ నుండి జనగామ జిల్లా పాలకుర్తి లోని సోమేశ్వర స్టోన్ క్రషర్ కు దొంగ డాక్యు మెంట్లతో రవాణా అవుతుందని డిసిపి వివరించారు. మరికొన్ని పేలుడు పదార్థాలు జనగాం జిల్లా పాలకుర్తిలో ఉన్నట్లు నిందితుడు తెలిపినట్లు డిసిపి తెలిపారు. ఈ పేలుడు పదార్థాలు కీసర మండలం అక్కిరెడ్డిపల్లి గ్రామ శివారులోని సాల్వో ఎక్స్ ప్లోజివ్ కంపెనీ నుండి వే బిల్లులు లేకుండా బయటికి వెళ్లి పోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు శ్రీ సాయి హనుమాన్ ఎంటర్ప్రైజెస్ యజమాని బయ్యపు హనుమంత్ రెడ్డి తపించుకోగా, మెసర్స్ శ్రీనివాస ఎంటర్ప్రైజెస్ యజమాని రెడ్డి దేవేందర్ రెడ్డి, పి దత్తురావు (మేనేజర్), పెద్దవీడు నరసింహ్మా, లింగాల పరశురాములు సాల్వ్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ చెందిన వ్యక్తులకు అరెస్టు చేసినట్లు డిసిపి తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి ఏసిపి, భువనగిరి రూరల్ సీఐ, పోలీసు ఉన్నతాధికారులు ఎస్సై లో సిబ్బంది పాల్గొన్నారు.

## శుభకార్యంలో మిగిలిన ఆహారాన్ని పంచిపెట్టిన స్వచ్ఛ బాన్సువాడ టీం సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని శుభకార్యం లో మిగిలిన ఆహారాన్ని బాన్సువాడ టీం సభ్యులు ఆహారాన్ని సేకరించి ఆదివారం నిరుపేదలకు ఆహారాన్ని పంచిపెట్టారు. స్వచ్ఛ బాన్సాడ టీం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటుందని, ఆహారాన్ని వృధా చేయ రాదని ఆకలితో అలమటించే వారికి కడుపు నింపడమే తమ ఉద్దేశమని స్వచ్ బాన్సాడ టీం వ్యవస్థాపక అధ్యక్షుడు మోచి గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ బాన్సువాడ టీం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## గౌలిగూడలో పర్యటించి కాలనీ సమస్యలను తెలుసుకున్న ఏనుగు రవీందర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి కాలనీలో పర్యటించి, సమస్యలను ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు, కొత్తకొండ భాస్కర్, పాతబాలు, అక్బర్ ,మోహన్ రెడ్డి, హైమద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలి

**తెరసం ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కవిత్వం ఖడ్గం లాంటిదని చెడును ఖండిస్తుందని, సాహిత్యం నాగలి లాంటిదని పచ్చదనాన్ని సృష్టించడానికి పాదులు వేస్తుందని అందుకే కవులు రచయితలు నిరంతరం ఉద్యమస్ఫూర్తితో పని చేయాలని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల వార్షిక సాహిత్య సభలలో ఆయన మాట్లాడారు. సమాజంలో చైతన్య రాహిత్యం ముందుతరాలకు మంచిదికాదని ప్రజాచైతన్యానికి సాహితీవేత్తలు సంఘటితంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలోని ఈ సెషన్లో డాక్టర్ తూర్పు మల్లారెడ్డి, రూప్ కుమార్ డబ్బీకర్, పొట్లపల్లి శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, పొన్నాల బాలయ్య, కందుకూరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బారాస పట్టణ కార్యదర్శి నార్ల ఉదయ్ కుమార్ గుప్తా జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడలో ఆదివారం బారాస పార్టీ బాన్సువాడ పట్టణ



కార్యదర్శి నార్ల ఉదయకుమార్ గుప్త జన్మదిన వేడుకలను బారాస నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ నేపథ్యంలో నాయకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీస్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ బారాస సీనియర్ నాయకులు ఏరువాల కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు గదు మల్ల లింగమేశ్వర్, ఉప్పరి గారి సరిత నర్సు గొండ తో పాటు బారాస నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## 26న బారాస పార్టీ విస్తృత స్థాయి సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంటరీ పరిధిలోని బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బారాస పార్టీ విస్తృత స్థాయి సమావేశం మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజ కవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ల అధ్యక్షతన 26 మంగళవారం నాడు బాన్సువాడ పట్టణ శివారు కొల్లూ రు రోడ్డులోని ఎస్ఎం బి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడమైనది అని బారాస వర్గాలు పేర్కొన్నాయి. బారాస పార్టీ అధ్యక్షులు, బాన్సువాడ పట్టణ అధ్యక్షులు, జిల్లా రైతుబంధు అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్షులు, మహిళ విభాగం అధ్యక్షులు , మాజీ సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, రైతుబంధు మండల, గ్రామ శాఖల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్లు, అన్ని సంఘాల, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## ప్రమాదవశాత్తు పందిరికి నిప్పంటుకొని ఎద్దుకు గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి తండాలో ఆదివారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు పందిరికి నింపట్టుకొని అగ్ని ప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన మలోత్ రమేష్ కు చెందిన ఎద్దుకు గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారు.

## కార్పొరేషన్ చైర్మన్‌ను సత్కరించిన శిశు మందిర్ కమిటీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ 31 వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును శిశు మందిర్ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ కమిటీ అధ్యక్షుడు నాగుల్గామ వెంకన్న గుప్తా, గుడాల నగేష్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,సిరణ దత్తన్న, ప్రధానాచార్యులు నాగిరెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు:

**ఎస్సై నాగుల్ మీరా**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగను జరుపుకోవాలని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా అన్నారు. పోలీస్ ఖమ్మం కమిషనరేట్ ఉత్తర్వుల ప్రకారంగా రహదారు లు, బహిరంగ ప్రదేశాల లో గుర్తుతెలియని వ్యక్తులపై, వాహనాలపై రంగులు చల్లకూడదని ఓ ప్రకటనలో తెలియజేశారు. గ్రామాలలో ప్రధాన కూడళ్లలో మైకులు, డీజేలు, సౌండ్ బాక్సులు పెట్టి ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించరాదని, డీజే లకు మైకులకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. బైకులపై ర్యాలీలు మరియు గుంపులు గుంపులుగా ఉండటం చేయరాదు ఎటువంటి న్యూసెన్స్ చేస్తే సహించేది లేదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చింతకాని ఎస్సై హెచ్చరించారు.

## కాంగ్రెస్ ఎస్సీ విభాగం మండల ప్రధాన కార్యదర్శిగా మధుకర్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ విభాగం వర్దన్నపేట మండల ప్రధాన కార్యదర్శిగా కొండేటి మధుకర్ ఎంపికయ్యారు. ఆదివారం వర్దన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్దన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కొండేటి మధుకర్ ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ తనను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందున కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్.నాగరాజు, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా నగదు పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



పార్లమెంట్ ఎన్నికల ప్రకటన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు భారీగా నగదు పట్టుకున్నారు. ఎన్నికల తనిఖీల్లో భాగంగా శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు హైదరాబాద్ జిల్లాలో వివిధ ఎన్నికల ఎన్ఫోర్స్మెంట్ విభాగాల అధికారులు రూ. 46,61,000 నగదును పట్టుకున్నారు. రూ. 6,23,414 విలువైలన వివిధ రకాల వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్ రోస్ తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ. 2,03,500 నగదు పట్టుకొని సీజ్ చేశారు. పోలీసులు రూ.44,57,500 నగదు పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. నగదు, ఇతర వస్తువుల రవాణా పై 21 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్కారం చేసినట్లు, చివరి రోజు వరకు 14 ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. అక్రమ మద్యం 369.72 లీటర్లను పట్టుకుని 10 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. పది మందిని అరెస్టు చేశామని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుండి ఇప్పటి వరకు రూ. 2,20,21,800 నగదు, 29 లక్షల 85 వేల 378 రూపాయల విలువ గల ఇతర వస్తువులను సీజ్ చేశామని తెలిపారు. అంతేకాకుండా 684.17 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకొని 41 ఈ మందిపై కేసులు నమోదు చేసి 43 మందిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 25-03-2024


# విద్యావేత్త తాడూరు చంద్రయ్య హార్ట్ ఎటాక్‌తో మృతి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ తాడూరి చంద్రయ్య గుండెపోటుతో మృతి చెందారు. గత నాలుగు దశాబ్దాలుగా విద్యా వ్యాప్తి కోసం విశేషంగా కృషి చేసిన వారిలో తాడూరు చంద్రయ్య ఒకరు. ఆయన గుండెపోటుతో మృతి చెందాడు అన్న విషయం తెలుసుకున్న, వారందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషాద సంఘటన తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రయ్య పార్థివ దేహంపై పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గత నలభై సంవత్స రాల క్రితం పట్టణంలో చైతన్య విద్యాలయాన్ని ఇంగ్లీష్ మీడియంలో ప్రారంభించిన ఘనత అంచెలంచెలుగా పాఠశాలను అభివృద్ధిపరిచి ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలగా గుర్తింపు పొందారు. ఆ రోజుల్లో అతని ఉన్నత పాఠశాలలో విద్య అభ్యసించిన ఎందరో విద్యార్థులు డాక్టర్లుగా న్యాయ వాదులుగా ఎదిగి గుర్తింపు పొందారు. పాఠశాలలో మంచి క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసింపజేసిన ఘనత ఆయ నకు దక్కుతుంది. నైతికతకు క్రమశిక్షణకు మరో పేరుగా నిలిచిన చంద్రయ్య తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొని గుర్తింపు పొందాడు. ప్రజల గుండెల్లో నిలిచి పోయాదని మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అన్నారు. ఈయన మృతి విద్యార్థి లోకానికి తీరనిలోటని అన్నారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ జడలు అమరేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, అబ్బ గాని వెంకట్ గౌడ్, ఏవి కిరణ్, కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, చేన్న మహేష్, తాడూరి బిక్షపతి , తాడం రాజశేఖర్, సుభాష్, గాదే శ్రీనివాస్, నాగరాజు, శివ, ఖాజం, రహీం, హమ్మజద్, నితీష్, సూరజ్, ఇండ్ల శ్రీనివాస్ నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# ఆకలి ఆందరి గ్రూప్ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో జాన్ మియా భార్య సైదాబీ. జాన్మియాకు ఒక కాలు ప్రమాదంలో కోల్పోయి ఉన్న ఆ కొద్ది పాటిఇల్లు అమ్మి కూతురు పెళ్లి చేసిండు. ఇప్పుడు తింటానికి తిండి లేని పరిస్థితిలో వున్నా అతనికి ఒక్క కుమారుడు అతను తాగి నిత్యం వారిని కొట్టడం తో వారు దిక్కుతోచని స్థితి లో సూర్య పేట గ్రామానికి చెందిన ఆయన కొన్ని నెలల క్రితం నాగులవంచ గ్రామం రావడం జరిగింది .ఈ విషయం తెలుసుకున్న ఆకలి ఆందరి గ్రూప్ సభ్యులు వారికి రెండు మూడు నెలకు సరిపడా బియ్యము,కూరగాయలు, వంటనూనె పండ్లు, మరియు బట్టలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకలి ఆందరి గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ, వీరి పరిస్థితి మా దృష్టిలోకి రాగానే చాలా బాధేసింది. గ్రూప్లో సభ్యులందరితో చర్చించి గ్రూప్ అడ్మిన్ నిర్ణయం తీసుకున్నారు . ఈ గ్రూపు రెండు తెలుగు రాష్ట్రాలలో నిరుపేదలకు సహాయం చేస్తూ ముందుకు వెళుతుందని, ఇప్పటికే మూడు సంవత్సరాలు వెళ్ళి నాలుగు సంవత్సరం నడుస్తుంది. ప్రతి నెల మిస్సవకుండా ఎండిన డొక్కలకు కాసిన్ని మెతుకులందిస్తుందని దీనికి గల కారణం గ్రూప్ లోనికి వచ్చి ప్రతి నెల వారికీ తోచిన సహాయం ఇవ్వడం జరుగుతుంది.

# ఐదు రోజులు భగభగలే

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి మూడు డిగ్రీల వరకూ పెరిగే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోకి కింది స్థాయి గాలులు దక్షిణ దిశ నుండి వీస్తున్నాయి. రాష్ట్రంలో పొడి వాతవరణం నెలకుంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో రాగల 24గంటలు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు వాతవారణం నెలకుని ఉంటుంది. గరిష్ఠ కనిష్ట ఉష్ణోగ్రతలు 38నుంచి 26డిగ్రీల వరకూ ఉ ఒడే అవకాశం ఉంది. ఉపరితల గాలులు ఆగ్నేయ దిశలో వీచే అవకాశం ఉన్నట్టు వాతావరణ కేంద్రం వివరించింది. గడిచిన 24గంటల్లో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా నిర్మల్, నల్లగొండ జిల్లాల్లో 41 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, అదిలాబాద్, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, నిజామబాద్ జిల్లాల్లో 40.9డగ్రీలు , నమోదయ్యాయి. నాగర్‌కర్నూలు, వనపర్తి, మేడ్చెల్ మల్కాజిగిరిలో 40.7డిగ్రీలు, కుమరం భీం ,భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 40.6 డిగ్రీలు , సిద్దిపేట హైదరాబాద్, మంచిర్యాల, ఖమ్మం, మెదక్, హనుమకొండ జిల్లాల్లో 40.3డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# నాగులవంచలో భగత్ సింగ్ 93 వర్ధంతి పార్టీ


టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగులవంచ గ్రామంలో సిపిఎం పార్టీ ఆఫీసులో భగత్ సింగ్ 93 వర్ధంతి పార్టీ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ వర్ధంతి సభకు సిపిఎం పార్టీ శాఖ సభ్యులు సానుభూతిపరులు డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొని భగత్సింగ్ 93 వర్ధంతిని ఘనంగా జరిపినారు. వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారావు పాల్గొన్నారు. భగత్ సింగ్ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వాళ్లపై పోరాడిన మహోన్నత వ్యక్తి 18 సంవత్సరాల వయసులోనే ఉరితాలకు ఉరి తీయబడిన గొప్ప నాయకుడు భగత్ సింగ్. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తోటకూరి వెంకన్న, సిపిఎం పార్టీ గ్రామ సెక్రెటరీ, సిపిఎం పార్టీ శాఖ సభ్యులు రౌతు అప్పారావు, అంబటి లచ్చయ్య ,ఎరదీసి గోపాలరావు, కంభం శ్రీనివాసరావు ,ఎస్.కె మేరా వర్ధంతి సభలో పాల్గొన్నారు.

# కారు దిగి హస్తం గూటికి చేరిన నోముల కృష్ణ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపొందిన అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు ఊపందుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు తమ అనుచరులతో కలిసి హస్తం గూటికి క్యూకడుతున్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు మొదలయింది. హయత్ నగర్ మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు నోముల కృష్ణ గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి, పుల్లగూరం కీర్తన విజయానంద రెడ్డి లు బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.

# 31న మెగా మార్చ్




**న్యూఢిల్లీ** : ఢిల్లీ మద్యం విధానం కేసులో ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ అరెస్టుకు నిరసన సూచకంగా ఈ నెల 31న మెగా ఢిల్లీ రామ్‌లీలా మై డాన్‌లో మెగా ర్యాలీ నిర్వహించగలమని 'ఇండియా' కూటమి ఆదివారం ప్రకటించింది. దేశ రా జధానిసివిల్ లైన్స్ ప్రాంతంలోని ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ అధికార నివాసంలో సోదాల అనంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)ఆయనను మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ నెల 21న అరెస్టు చేసిన విషయం విదితమే. మద్యం కుంభకోణంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రాగా ఆయన పాత్ర విషయమై 'సమగ్ర, సుస్థిర దర్యాప్తు' నిమిత్తం కేజ్రీవాల్‌ను ఈ నెల 28 వరకు ఇడి కస్టడీకి కోర్టు రిమాండ్ చేసింది. 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షా లు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కాంగ్రెస్ ఆదివారం విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఈ ర్యాలీ గురిం చి ప్రకటించారు. 'ప్రజాస్వామ్యం, దేశం ప్రమాదంలో ఉన్నాయి. దేశ ప్రయోజనాలు, ప్రజాస్వా మ్యం పరిరక్షణ కోసం ఇండియా కూటమి పా ర్టీలు ఈ 'మహా ర్యాలీ' నిర్వహిస్తాయి అని ఆప్ నేత గోపాల్ రాయ్ వెల్లడించారు. 'దేశంలో ని యంతృత్వాన్ని అనుసరించడం ద్వారాను, ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ద్వారాను ఢిల్లీ ము ఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే, గౌరవించే ప్రతి వ్యక్తిలోను ఆగ్రహం వ్యక్తం అవుతోం ది. ప్రధాని మోడీ ఒకదాని తరువాత ఒకటిగా ప్రతి ప్రతిపక్ష నేతపైనబోగస్ కేసుల దాఖలుకు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారు' అని గోపాల్ రాయ్ ఆరోపించారు. ' 31న జరిగే 'మహా ర్యాలీ రాజకీయపరమైనది' కాదు. కాని దేశ ప్రజాస్వామ్యం పరిరక్షణకు, కేంద్రానికి వ్యతిరేకంగా వాణి వినిపించేందుకు ఇచ్చిన పిలుపు' అని కాంగ్రెస్ ఢిల్లీ శాఖ అధ్యక్షుడు అర్వీందర్ సింగ్ లవ్లీ చెప్పారు. అర్వింద్ కేజ్రీవాల్ అరెస్టుపైన, లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతలను లక్ష్యం చేసుకొనడంపైన తమ నిరసన వ్యక్తం చేయడానికి ఇండియా కూటమి నాయకులు పలువురు శుక్రవారం ఎన్నికల కమిషన్ (ఇసి)ని కలుసుకున్నారు. ఆ సమావేశంలో ఇండియా కూటమి నేతలు ఇసికి ఒక వినతిపత్రం సమర్పించారు. ప్రతిపక్షాలను కేంద్ర సంస్థలు లక్ష్యం చేసుకుంటున్న ఇటీవలి ఉదంతాల జాబితాను, ప్రతిపక్షాలకు 'సమాన అవకాశాలు కల్పించడం లేదనే' ఆరోపణలను వారు ఆ వినతిపత్రంలో పొందుపరిచారు.

# సామినేని ఉదయభానును మర్యాద పూర్వకంగా కలిసిన గణపారపు మురళి ముదిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



జగ్గయ్యపేట ఎం.ఎల్. ఏ సామినేని ఉదయభాను ను వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం మధిర నియోజక వర్గ నాయకులు గణపారపు మురళి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి మరో సారి టికెట్ వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వం అందించిన పాలనే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తుందనీ అన్నారు. జగన్ నాయకత్వం లో మరల ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గరిగంటి గోపి ,షేక్ నబిషా ,జి వెంకటేష్. షేక్ షరీఫ్. సాయి ఎస్ నాగ తదితరులు పాల్గొన్నారు.

# 3,6 తరగతులకు కొత్త సిలబస్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వచ్చే విద్యాసంవత్సరానికి (2024-25) సంబంధించి 3,6 తరగతుల సిలబస్ మారనుందని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ ) వెల్లడించింది. ఈ రెండు తరగతులకు మినహా మిగిలినవాటికి మారబోదని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తన అనుబంధ పాఠశాలలకు సీబీఎస్ఈ తెలియజేసింది. 3,6 తరగతుల కొత్త సిలబస్‌తోపాటు పాఠ్యపుస్తకాలను త్వరలోవిడుదల చేస్తామని సీబీఎస్ఈ కి విద్య, పరిశోధన , శిక్షణ జాతీయ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ ) సమాచారం ఇచ్చింది. పాఠశాలలన్నీ కొత్త సిలబస్‌ను అనుసరించాలని సీబీఎస్ఈ డైరెక్టర్ (అకడమిక్స్) జోసెఫ్ ఎమ్మాన్యుయేల్ సూచించారు '6 వ తరగతి విద్యార్థులకు అదనంగా బ్రిడ్జి కోర్సు ఉంటుంది. 3 వ తరగతికి కుదించిన విధి విధానాలను ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేయనుంది. కొత్త విద్యా విధానానికి అనుగుణంగా పాఠశాలల అధిపతులకు , ఉపాధ్యాయులకు సామర్థ నిర్వహణ శిక్షణ కార్యక్రమాలను చేపడతాం' అని వివరించారు.



TIMES OF VARTHA (25-03-24)f_times of varha main (13-2).qxd 3/25/2024 7:10 AM Page 6





# ముంబయిపై గుజరాత్ గెలుపు



## గుజరాత్ 168/6, ముంబయి 162/9

**అహ్మదాబాద్ :** ముంబయి ఇండియన్స్‌కు గుజరాత్ టైటాన్స్ స్ట్రోక్ ఇచ్చింది. సీజన్ తొలి మ్యాచ్‌లో ముంబయిపై 6 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. 169 పరుగుల ఛేదనలో డెవిడ్ బ్రెవిస్ (46, 38 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), రోహిత్ శర్మ (43, 29 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) రాణించినా ముంబయికి ఓటమి తప్పలేదు. తిలక్ వర్మ (25), టిమ్ డెవిడ్ (11) ఆఖర్లో వికెట్ కోల్పోవటంతో మ్యాచ్‌పై టైటాన్స్ పట్టు బిగించింది. ఆఖరు ఓవర్లో 19 పరుగులు అవసరం కాగా.. హార్దిక్ పాండ్య (11) 6, 4తో ఉత్కంఠ రేపాడు. కానీ ఉమేశ్ యాదవ్ వరుస వికెట్లతో ముంబయి ఆశలను ఆవిరి చేశాడు. 20 ఓవర్లలో 9 వికెట్లకు ముంబయి 162 పరుగులే చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 168 పరుగులు చేసింది. సాయి సుదర్శన్ (45, 39 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శుభ్‌మన్ గిల్ (31, 22 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), రాహుల్ తెవాటియ (22) రాణించారు.

### రాణించిన సుదర్శన్


టాస్ నెగ్గిన ముంబయి ఇండియన్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. గుజరాత్ టైటాన్స్‌కు ఛేదనలో ఉన్న రికార్డు దృష్ట్యా హార్దిక్ పాండ్య ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఓపెనర్లు వృద్ధిమాన్ సాహా (19), శుభ్‌మన్ గిల్ (31) శుభారంభం చేశారు. తొలి వికెట్‌కు 31 పరుగులు జోడించారు. సహా నాలుగు బౌండరీలతో మెరువగా.. గిల్ మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో ఆకట్టుకున్నాడు. మంచి ఆరంభాలను ఓపెనర్లు సద్వినియోగం చేసుకోలేదు. సాహాను బుమ్రా, గిల్‌ను చావ్లా అవుట్ చేయటంతో.. సాయి సుదర్శన్ (45, 39 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), అజ్మతుల్లా ఓమర్‌జారు (17) జతకట్టారు.




నెమ్మదిగా ఆడినా.. ఈ జోడీ ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టింది. క్రీజులో కుదురుకున్న సాయిసుదర్శన్, ప్రమాదకర హిట్టర్ డెవిడ్ మిల్లర్ (12)ను బుమ్రా సాగనంపటంతో టైటాన్స్ భారీ స్కోరు ఆశలు ఆవిరయ్యాయి. చివర్లో రాహుల్ తెవాటియ (22) విలువైన పరుగులు జోడించాడు. రషీద్ ఖాన్ (4 నాటౌట్), విజరు శంకర్ (6 నాటౌట్) ఆశించిన ముగింపు ఇవ్వలేదు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో హార్దిక్ పాండ్య, లూక్ వుడ్, శామ్స్ ములాని, నమన్ ధిర్‌లకు వికెట్లు దక్కలేదు. బుమ్రా, కోయేట్జి మెరువగా.. పియూశ్ చావ్లా పరుగుల పొదుపు పాటించలేదు.

# శ్రీకాంత్ పరాజయం

## స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్



**బసెల్ (స్విట్జర్లాండ్) :** భారత సీనియర్ షట్లర్, ప్రపంచ మాజీ నం.1 ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ పోరాటానికి తెరపడింది. సుమారు 16 నెలల సుదీర్ఘ విరామం అనంతరం ఓ బిడబ్ల్యూఎఫ్ టోర్నమెంట్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తెలుగు తేజం.. ఫైనల్ ముంగిట తడబడ్డాడు. పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో చైనీస్ తైపీ షట్లర్ లిన్ చున్ చేతిలో 21-15, 9-21, 18-21తో పరాజయం పాలయ్యాడు. స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నీ నుంచి నిష్క్రమించాడు. గంటకు పైగా సాగిన సెమీఫైనల్ పోరులో కిదాంబి శ్రీకాంత్ తొలి గేమ్‌లో ఆకట్టుకున్నాడు. 1-0తో ఆధిక్యంలో నిలిచాడు. కానీ రెండో గేమ్‌లో శ్రీకాంత్ తేలిపోయాడు. కనీస పోటీ ఇవ్వకుండా నిరాశపరిచాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో 16-15తో శ్రీకాంత్ ముందంజ వేసినా.. ఆ తర్వాత లయ తప్పాడు. 16-16తో స్కోరు సమం చేసిన చైనీస్ తైపీ షట్లర్ వరుస పాయింట్లతో 19-16తో ఆధిక్యం సాధించాడు. శ్రీకాంత్ పాయింట్ల వేట కొనసాగించినా.. అప్పటికే నష్టం జరిగిపోయింది. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు, పురుషుల డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్, మహిళల డబుల్స్‌లో ట్రెసా జాలి, గాయత్రి పుల్లెల ఇప్పటికే ఓటమి పాలవగా స్విస్ ఓపెన్‌లో భారత షట్లర్ల టైటిల్ వేటకు తెరపడింది.

# టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గించాలి: ఎస్ఎఫ్ఐ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

శుక్రవారం రాత్రి టెట్ కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నోటిఫికేషన్ లో అర్హతకు సంబంధించిన విధివిధానాలు తెలియజేయడం జరిగినది. కానీ పరీక్ష సంబంధించిన ఫీజు అమ్మాంతంగా పెంచడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ పరీక్షల ఫీజు పెంచకుండా పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అది మరిచి ఇప్పుడు 2011 నుండి 2017 వరకు 200 రూపాయలు ఉండేది. 2022లో 300గా నిర్ణయం చేయబడినది. 2023 సెప్టెంబర్లో నిర్వహించిన పరీక్షకు 400 రూపాయలుగా తీసుకోవడం జరిగింది. ఒక పేపర్ రాసిన రెండు పేపర్లు రాసిన 400 రూపాయలు కంటే ఎక్కువ మించలేదు. ఇప్పుడు 1000 కు పెంచడం జరిగింది. ఒక పేపర్ కు వెయ్యి రెండు పేపర్ల రాస్తే 2000 వేలకు చేశారు. పోటీ పరీక్షల ఫీజు పెంచమని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు నిరుద్యోగుల దగ్గర ఫీజులు వసూలు చేయడం అంటే మోసం చేసినట్టే అని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. కావున పెంచిన టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరుతుంది. లేకపోతే నిరుద్యోగులను ఏకం చేసి ఆందోళన చేస్తామని తెలిపారు.

# ట్యాపింగ్ కేసులో ముగ్గురికి రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)..

మేరకు మీరు ఎలా ట్యాపింగ్ కేసులో దూకుడుగా వెళ్తున్నారో.. అప్పటి ప్రభుత్వ ఒత్తిడితోనే తాను ట్యాపింగ్‌లో జోక్యం చేసుకున్నానని ఆయన చెప్పినట్టు సమాచారం. మనం మనం పోలీసులమేనని, కేసు దర్యాప్తు పేరుతో ఇళ్లలో సోదాలు చేయడమేంటని కూడా ప్రభాకర్‌రావు పేర్కొన్నట్టు తెలిసింది. తాను వైద్యం కోసమే అమెరికా వచ్చానని, జూన్ లేదా జూలైలో తిరిగి వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తానని చెప్పినట్టు సమాచారం. ఇదంతా విన్న సదరు ఉన్నతాధికారి.. "మీరు ఏం చెప్పాలనుకున్నా, ప్రశ్నించాలనుకు న్నా నా అధికారిక మెయిల్ ఐడీకి ఈ-మెయిల్ పంపండి. అప్పుడే నేను ఎలాంటి సమాధానం ఇవ్వాలో అలాంటి సమాధానం ఇస్తా.." అని స్పష్టం చేసినట్టు తెలిసింది. దీనితో ప్రభాకర్‌రావు మౌనంగా ఫోన్ కట్ చేసినట్టు సమాచారం.

### సిట్ దర్యాప్తునకు కొన్ని ఆటంకాలు!

అక్రమ ట్యాపింగ్ వ్యవహారం మూలాలు బయటపడాలన్నా, సూత్రధారులను తేల్చాలన్నా సాంకేతిక ఆధారాలు కీలకం. అందుకే వాటిని సేకరించడానికి సిట్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయితే ఓ నిఘా విభాగం నుంచి నగర పోలీసులకు సరైన సహకారం అందట్లేదని తెలిసింది. అందుకే దర్యాప్తు జాప్యం అవుతోందని సమాచారం. కేసు దర్యాప్తు కోసం అధికారులు అడిగిన పలు సున్నిత అంశాలు తెలపడానికి, ఉపకరణాల విశ్లే షణ కోసం సదరు నిఘా విభాగం అధికారి అనుమతించట్లేదని తెలిసింది. పోలీసులు వచ్చి తమ విభాగంలో అంశాలన్నీ పరిశీలిస్తే.. బయటి ప్రపంచానికి తెలిసిపోతాయని, తద్వారా వ్యూహాలు దెబ్బతింటాయని చెప్తున్నట్టు సమాచారం. భవిష్యత్తులో జాతీయ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తాము కీలక ఆపరేషన్లు చేపట్టలేమని సదరు అధికారి పేర్కొంటున్నట్టు తెలిసింది. దీంతో సిట్ అధికారులు ప్రత్యా మ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.

### ట్యాపింగ్ కేసులో ఇద్దరు కీలక నేతలు?

భుజంగరావును శనివారం అరెస్టు చేసిన సిట్ అధికారులు.. ఆయన నుంచి ఫోన్, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆయనను విచారించిన సమయంలో, ఉపకరణాల విశ్లేషణలో సిట్ అధికారులకు కీలక సమాచారం లభించినట్టు తెలిసింది. ట్యాపింగ్ చేయాల్సిన టార్గెట్ల వివరాలు ఆయనకు నేరుగా ఓ ముఖ్య నేత నుంచి వచ్చినట్టు తేలింది. డీఎస్పీ ప్రణీత్‌రావుకు మరో కీలక నేత నుంచి ఆదేశాలు వచ్చినట్టు సమాచారం. ఆ నేతల పాత్రకు సంబంధించి పలు ఆధారాలు లభించిన నేపథ్యంలో.. కేసులో వారి పేర్లను చేర్చాలని సిట్ నిర్ణయించినట్టు తెలిసింది. తొలుత సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేయాలని, వారి స్పందన ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం.

# మధురము కదా.. ఈ క్షణం

మధురము కదా.. ఈ క్షణంహీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' సినిమా నుంచి థర్డ్ సింగిల్ 'మధురము కదా..' రిలీజ్‌కు డేట్ ఫిక్స్ చేశారు మేకర్స్. నేడు (సోమవారం) ఈ లిరికల్ సాంగ్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ పాట రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఆర్కిటెక్ట్‌గా విజరు దేవరకొండ తను వర్క్ చేస్తున్న బిల్డింగ్ దగ్గర మృణాల్ ఠాకూర్‌తో కలిసి కూర్చుని మాట్లాడుతున్న స్టిల్‌తో ఈ పోస్టర్‌ని డిజైన్ చేశారు. ఈ లిరికల్ సాంగ్ విజరు, మృణాల్ లవ్ సాంగ్‌గా ఉంటుందని తెలుస్తోంది. ఈ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించగా, శ్రేయా ఘోషల్ పాడారు. విడుదల చేస్తున్న ఒక్కో పాటతో ఈ సినిమా మ్యూజికల్ బ్లాక్ బస్టర్‌గా మారుతోంది. ఫస్ట్ సింగిల్ 'నంద నందనా.', సెకండ్ సింగిల్ 'కళ్యాణి వచ్చా వచ్చా..' ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఇప్పుడీ థర్డ్ సాంగ్ పై మ్యూజిక్ లవర్స్‌లో మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. ఈ చిత్ర ట్రైలర్‌ను ఈ నెల 28న రిలీజ్ చేయబోతున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. పక్కా ఎంటర్‌టైనర్‌గా డైరెక్టర్ పరశురామ్ పెట్ల దీన్ని రూపొందిస్తున్నారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్న ఈ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన తెలుగు, తమిళ, హిందీ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066